తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

బుధవారం /20.03.2024

తెలంగాణ ఇన్‌చార్జ్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీపీ రాధాకృష్ణన్..

తెలంగాణవీణ,హైదరాబాద్

తమిళిసై సౌందరరాజన్ రాజీనామాతో ఖాళీ అయిన తెలంగాణ గవర్నర్ పోస్టులో ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఇన్‌చార్జ్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తమిళిసై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేసిన నేపథ్యంలో రాధాకృష్ణన్‌కు కూడా ఆ బాధ్యతలు అప్పగించారు. కాగా, రాధాకృష్ణన్ గతేడాది ఫిబ్రవరిలో ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్ గతంలో ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. కాగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు నియమితులైన గవర్నర్లు అందరూ తమిళనాడు వారే కావడం గమనార్హం.

దేశంలో సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్



* తొలి విడతలో భాగంగా 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత..
* ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాలకు నోటిఫికేషన్
* 27 వరకు నామినేషన్ల స్వీకరణ
* 30న నామినేషన్ల ఉపసంహరణ
* ఏప్రిల్ 19న 102 నియోజకవర్గాల్లో తొలి విడత పోలింగ్
* తమిళనాడులో 39, రాజస్థాన్‌లో 12, ఉత్తర్‌ప్రదేశ్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 6..
* మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, అసోంలో 5 స్థానాలకు తొలి విడత పోలింగ్
* బిహార్‌లో 4, బెంగాల్‌లో 3, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయాల్లో 2..
* ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర..
* అండమాన్ నికోబార్, జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లో ఒక్కో స్థానానికి పోలింగ్
* దేశంలో మొత్తం 7 దశల్లో లోక్‌సభ పోలింగ్
* ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1న ఎన్నికలు
* జూన్ 4న ఓట్లు లెక్కింపు
* దేశంలో మొత్తం 96 కోట్ల 88 లక్షల మంది ఓటర్లు
* పురుషులు 49 కోట్లు, మహిళలు 47కోట్లు
* కోటి 80 లక్షల మంది కొత్త ఓటర్లు
* ఎన్నికల కోసం 55 లక్షల ఈవీఎంలు
* 10లక్షల 50వేల పోలింగ్ కేంద్రాలు
* కోటి 50లక్షల మంది పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బంది

BRS పేరుకు కొత్త అర్థం చెప్పిన కేటీఆర్..

తెలంగాణవీణ,హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. రైతులను చిన్న చూపు చూస్తున్నారంటూ మండిపడ్డారు. నిన్న పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని. నేడు వడగండ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ పేరుకు కొత్త అర్థం చెబుతూ.. అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై భారత 'రైతు' సమితి పోరాడుతూనే ఉంటదని ట్వీట్ చేశారు.

ఈడీ సమన్లపై మళ్లి కోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్

తెలంగాణవీణ,జాతీయం

విచారణకు రమ్మంటూ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పదే పదే నోటీసులు పంపడంపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ చీఫ్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. దీనిపై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఓ వైపు ఈ సమన్లపై కోర్టులో విచారణ జరుగుతుండగా ఈడీ తొమ్మిదో సారి సమన్లు పంపింది. దీనిపై కేజ్రీవాల్ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ చేపట్టగా.. కేజ్రీవాల్ తరఫున ప్రముఖ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు.వాదనలు విన్న హైకోర్టు బెంచ్.. వివరణ ఇవ్వాలంటూ ఈడీని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఏప్రిల్ 22 కు వాయిదా వేసింది. లిక్కర్ పాలసీ రూపకల్పన విషయంలో లంచం తీసుకున్నారనే ఆరోపణలు సహా పలు ఇతరత్రా అంశాలపై కేజ్రీవాల్ ను ప్రశ్నించాలని పేర్కొంటూ ఈడీ తొమ్మిదోసారి సమన్లు పంపింది. ఈ నెల 21న విచారణకు రమ్మని కేజ్రీవాల్ ను పిలిచింది. దీంతో కేజ్రీవాల్ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన కోర్టు కేజ్రీవాల్ ఆరోపణలకు ఈడీ సమాధానం చెప్పాలని ఆదేశించింది.

ఢిల్లీ లిక్కర్ కేసులో అభిషేక్ బోయినపల్లికి బెయిల్

తెలంగాణవీణ,జాతీయం

ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడు అభిషేక్ బోయినపల్లికి సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అభిశేఖ్ సతీమణికి అనారోగ్యం కారణాలతో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల పూచికత్తుతోపాటు పాస్ పోర్టు సరెండర్ చేయాలని ఆదేశించింది. ట్రయల్ కోర్టు అనుమతితోనే హైదరాబాద్ కు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ఏప్రిల్ 29కి వాయిదా వేసింది కోర్టు.

కవిత పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు



తెలంగాణవీణ,జాతీయం

ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. సుప్రీంకోర్టులో ఎల్లుండి కవిత పిటిషన్‌పై విచారణ జరగనుంది. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారామె. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్, రిమాండ్ ఉత్తర్వులు రద్దు చేయాలని సుప్రీంను ఆశ్రయించారు. ఈడీ తీరును నిరసిస్తూ 537 పేజీల సమగ్ర వివరాలతో కవిత తరపు న్యాయవాదులు.. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ధర్మాసనం పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. పిటిషన్ ఎల్లుండి విచారణకు రానుంది.

నారా లోకేశ్ కాన్వాయ్‌లో పోలీసుల తనిఖీలు

తెలంగాణవీణ,ఏపీ బ్యూరో

* తాడేపల్లి అపార్ట్‌మెంట్‌వాసులతో నాలుగు రోజులుగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేశ్' కార్యక్రమం
* ఈ ఉదయం తాడేపల్లికి వెళ్తుండగా కరకట్ట సమీపంలో అడ్డుకున్న పోలీసులు
* తనిఖీలకు సహకరించిన టీడీపీ యువనేత
* ఎన్నికల విధుల్లో భాగంగానే తనిఖీలు చేస్తున్నామని లోకేశ్‌కు చెప్పిన పోలీసులు

కల్వకుంట్ల కన్నా రావు కు హైకోర్టు లో చుక్కెదురు...

* కల్వకుంట్ల కన్నా రావు అలియాస్ తేజేశ్వర్ రావు హైకోర్టు లో పిటిషన్..
  ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో తనపై నమోదు అయినా కేసు కొట్టివేయాలనీ క్వాష్ పిటిషన్..
* కన్నా క్వాష్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు.

బీజేపీలో చేరిన తమిళిసై సౌందర్యరాజన్